క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్పల్లి, జనవరి 18 : టీయూకు సంబంధించిన క్యాలెండర్‌ను రిజిస్ట్రార్ యాదగిరి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ మావురపు సత్యనారాయణ, ఆరతి, డాక్టర్ ప్రసన్నారాణి, గంటా చంద్రశేఖర్, ఈసీ మెంబర్ నసీం, రవీందర్‌రెడ్డి, డీన్ త్రివేణి, రాంబాబు, ఆంజనేయులు, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ మహేందర్ ఐలేని, డాక్టర్ అపర్ణ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ– తెలంగాణ యూనివర్సిటీ బ్రాంచ్ డైరీ, క్యాలెండర్‌ను రిజిస్ట్రార్ యాదగిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సునావత్ కిషన్‌సింగ్, సీనియర్ అసోసియేట్ రవీందర్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్టీపుల్ డిసెబుల్‌పై అవగాహన

జక్రాన్‌పల్లి, జనవరి 18 : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వీవోఏలకు మల్టీపుల్ డిసెబుల్‌పై ఫిజియోథెరపిస్ట్ నవీన్ గురువారం అవగాహన కల్పించారు. అన్ని రకాల డిసెబిలిటీపై అవగాహన కల్పించారు. ఆరేండ్ల వరకు ఫిజియోథెరపీ ద్వారా వికలాంగత్వాన్ని నయం చేయవచ్చని తెలిపారు. వికలాంగత్వం పిల్లలకు సర్జరీ అవసరముంటే ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేయిస్తామని చెప్పారు. వికలాంగత్వం ఉన్న పిల్లలను మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో కొనసాగుతున్న శుభోదయం పాఠశాలకు పంపాలని సూచించారు. అనంతరం బ్యాంకు లింకేజీ, శ్రీనిధి న్యూ ఎంటర్‌ప్రైజెస్ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్‌రెడ్డి, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు, మండలంలోని వీవోఏలు, డీఎంజీ జనార్దన్, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు, వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

మొరం తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- నలుగురి అరెస్టు, పొక్లెయిన్, మూడు టిప్పర్లు సీజ్

వినాయక్‌నగర్, జనవరి 18 : నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ మొరం తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ టీమ్ గురువారం దాడి చేసింది. గాంధీనగర్ గ్రామశివారులో మైనింగ్ చేస్తుండగా.. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సిబ్బంది దాడిచేసి, నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒక పొక్లెయిన్‌తోపాటు మూడు మొరం టిప్పర్లను సీజ్ చేశారు. పట్టుబడిన వారితోపాటు సీజ్‌చేసిన వాహనాలను రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ టీం తెలిపింది.

జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన

ఖిలీల్‌వాడి, జనవరి 18 : జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శనను ఆన్‌లైన్‌లో డీఈవో ఎన్‌వీ దుర్గాప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి కస్తూరి గంగాకిషన్ గురువారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. యాజమాన్య పాఠశాలల నుంచి 250 ప్రదర్శనల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్, లక్ష్మీనాథం, గోవర్ధన్, లక్ష్మణ్, సాయిబాబా, శ్రీనివాస్, సనా వుద్దీన్, కాంతారావు, కస్తూరి గంగాకిషన్ పాల్గొన్నారు.

మాక్లూర్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం వాయిదా

మాక్లూర్, జనవరి18: ఎంపీపీ మాస్త ప్రభాకర్, వైస్ ఎంపీపీ సుక్కిసుజాతపై మదన్‌పల్లి ఎంపీటీసీ గోపూరి ఒడ్డెన్న పెట్టిన అవిశ్వాస తీర్మానం వాయిదా పడినట్లు ఎంపీడీవో జైకాంత్రి గురువారం తెలిపారు. ఇద్దరిపై శుక్రవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉండగా కోర్టు నుంచి ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్టే తీసుకురావడంతో వాయిదా పడిందని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మళ్లీ తేదీ తెలియపరుస్తామని ఆమె పేర్కొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

బోధన్ రూరల్, జనవరి 18: రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పని సరిగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం బెల్లాల్ గ్రామ శివారులో పంటల వివరాల నమోదును ఆయన పరిశీలించారు. యాసంగి పంటలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో గంగాజాల, రైతులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌కు చేరిన లడ్డూ

ఆర్మూర్‌టౌన్, జనవరి18: హైదరాబాద్‌లోని ఒక రామభక్తుడు తయారు చేయించిన 1265 కిలోల లడ్డూ ఆర్మూర్ పట్టణానికి గురువారం చేరింది. శ్రీరామ ప్రసాదమైన లడ్డూకు శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్మల్, అదిలాబాద్ మీదుగా అయోధ్యకు లడ్డూ చేరుకుటుందని అన్నారు.

రైళ్లలో చోరీలు.. ఇద్దరి అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న రైల్వే ఎస్సై సాయిరెడ్డి

వినాయక్‌నగర్, జనవరి 18 : నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైళ్లలో ప్రయాణికుల నుంచి చోరీలు చేస్తున్న ఇద్దరు నిందితులను గురువారం పట్టుకున్నట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి వెల్లడించారు. చోరీలకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

- ఈనెల 4వ తేదీన అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో నవీపేట్ రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న రాయచూర్ రైలు ఎస్–1 కోచ్‌లో ప్రయాణిస్తున్న ఓ మహిళ హ్యాండ్ బ్యాగ్‌ను నవీపేట్‌కు చెందిన షేక్ సలీం చోరీ చేసి పారిపోయాడు. కాల్ డాటా ఆధారంగా సదరు నిందితుడిని గుర్తించి, గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. చోరీ చేసిన బ్యాగ్‌ను రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్ చేసినట్లు వివరించారు.
- నెల 17వ తేదీన రాత్రి 1.30 గంటల సమయంలో జిల్లా కేంద్రానికి చెందిన పిల్లి సాగర్.. నిజామాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫారం–1పై ఉన్న ఓ వ్యక్తి చేతిలో నుంచి సెల్‌ఫోన్‌ను గుంజుకొని పారిపోయాడు. నిందితుడిని అరెస్టు చేసి, మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. కేసులను ఛేదించిన సిబ్బంది హన్మాండ్లు, రవికిరణ్, రాములు, సీనా, శరత్ బాబు, మహబూబ్, నజ్మా, సలావుద్దీన్‌ను రైల్వే ఎస్సై అభినందించారు.

21న ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

కంఠేశ్వర్, జనవరి 18 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఖోఖో సీనియర్ బాలబాలికల టోర్నమెంట్‌ను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఖోఖో సంఘం జిల్లా అధ్యక్షుడు భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ అతీఖుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ చేయుత చారిటబుల్ ట్రస్ట్ (కమ్మ సంఘం)–బోధన్ ఆధ్వర్యంలో బోధన్‌లోని కమ్మ సంఘ మైదానంలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, రెండు ఫొటోలు వెంట తీసుకురావాలని, జట్ల వివరాలను ఈనెల 20న సాయంత్రం 5 గంటల వరకు 85559 96271, 73965 41233, 96762 69988 ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా తెలుపాలని సూచించారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంఠేశ్వర్, జనవరి 18 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా రీజినల్ కో–ఆర్డినేటర్ సత్యనాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి 6,7,8 వ తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం బీసీ, ఎస్టీ, ఎస్టీ, ఈబీసీలకు చెందిన అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో..

కోటగిరి/ చందూర్, జనవరి 18 : కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ (బాలుర) జూనియర్ కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చందూర్‌లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వాస్తున్నట్లు ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్ తెలిపారు. జనవరి 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను పాఠశాలలో నేరుగా అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7995057913 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

మున్నూరు కాపుల సంఘటితమే లక్ష్యం

నియామక పత్రాల బండిల్స్‌ను సంఘ బాధ్యులకు అందజేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సారంగాపూర్, జనవరి 18: రాజకీయంలో మరింతగా రాణించేందుకు మున్నూరుకాపు కుల సభ్యులందరినీ సంఘటితపర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. నిజామాబాద్‌లోని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి నివాస ప్రాంగణంలో గురువారం సాయంత్రం మున్నూరుకాపు సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 10వేల గ్రామాల్లో మున్నూరుకాపు సంఘ కమిటీలు ఏర్పాటు చేశామని, ఒక్కో సంఘంలో 15మంది కమిటీ సభ్యులు ఉన్నారని, వారి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు. 141 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో 3వేల వార్డు, డివిజన్ల కమిటీ సభ్యులున్నారని తెలిపారు. త్వరలో జరగనున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు, యువకులను ప్రోత్సహించి పోటీలో నిలబెట్టేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం చేసే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అన్ని స్థాయి కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేసి వివరాలు సేకరించాలని జిల్లా, మండల, గ్రామ కమిటీ సభ్యులకు సూచించారు. సమావేశంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, సంఘం ప్రతినిధులు నేతికుంట భోజారెడ్డి, మధుసూదన్, గాండ్ల లింగం, తిరుమల్, ఆకుల మోహన్ పాల్గొన్నారు.

హ్యుందాయ్ న్యూ క్రెటా కారు ఆవిష్కరణ

ఖిలీల్‌వాడి/ జక్రాన్‌పల్లి, జనవరి 18 : నగరంతోపాటు జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ శివారులోని ప్రకాశ్ హ్యుందాయ్ షోరూంలో న్యూ క్రెటా కారును ఎండీ నల్ల దినేశ్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్ల మన్ననలు పొందిన న్యూ క్రెటా కారును వారి అభిరుచులకు తగ్గట్లుగా నూతన టెక్నాలజీతో తీర్చిదిద్దారని తెలిపారు. కారు ప్రత్యేక ఫీచర్లను తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ (ఆర్మూర్) మేనేజర్స్ హర్ష, సాయి (ఆర్ ఆర్ నగర్), షోరూం మేనేజర్లు వినోద్, భోజేందర్, మేనేజర్ సతీశ్, నితిన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలుదారుడికి కారును అందజేస్తున్న ఎండీ నల్ల దినేశ్‌రెడ్డి

మహేశ్ కుమార్ గౌడ్‌కు సన్మానం

మహేశ్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

కంఠేశ్వర్, జనవరి 18 : నిజామాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మహేశ్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జిల్లా నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మహేశ్ కుమార్ గౌడ్‌ను నియమించడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు అన్వేశ్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ తల్లి మృతి

- అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

జక్రాన్‌పల్లి, జనవరి 18 : జక్రాన్‌పల్లి మాజీ జడ్పీటీసీ సూర్య సురేశ్ (బుజ్జి) తల్లి మృతిచెందగా.. అర్గుల్‌లో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల్లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కుంచాల విమలారాజు, వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, జితేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఢీకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

మోపాల్ (ఖిలీల్‌వాడి), జనవరి 18 : మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామంలో జై భారత్ యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల పోటీలు గురువారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా ప్రముఖ ఛాతి వైద్య నిపుణుడు డాక్టర్ బల్‌వీర్‌సింగ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రతిరోజూ ఉదయం యోగా లేక వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాంనాయక్, యూత్ అధ్యక్షుడు నాయుడు సాయిరాం, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి రికార్డులను సిద్ధం చేయాలి

ధర్పల్లి, జనవరి 18 : ఉపాధి హామీ రికార్డులను సిద్ధం చేయాలని అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్, ఏపీడీ ఓంపాల్ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో కేంద్ర అధికారుల బృందం పర్యటించనున్న నేపథ్యంలో రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, ఉపాధి పనులను సిద్ధం చేసి ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో రాజేశ్, ఏపీవో వినోద పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, జనవరి 18 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి నాలుగు రోజుల చొప్పున జైలుశిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ గురువారం తీర్పు చెప్పారు. నగరంలోని ట్రాఫిక్, త్రీ టౌన్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 8 మంది పట్టుబడ్డారు. వీరిని గురువారం కోర్టులో హాజరు పర్చగా.. ఆటో డ్రైవర్ షేక్ అన్వర్‌తోపాటు మహేందర్‌కు నాలుగు రోజుల పాటు జైలు శిక్ష, మరో ఆరుగురికి రూ.8,600 జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు.

కొనసాగుతున్న నవాబు లిఫ్ట్ నీటి విడుదల

వేల్పూర్, జనవరి 18: మండలంలోని పడిగెల్ నవాబు లిఫ్ట్ ద్వారా ఆయా గ్రామాలకు కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. రెండు రోజుల నుంచి లిఫ్ట్ ద్వారా ఆయా గ్రామాల్లోని చెరువులకు కాలువల ద్వారా నీరు చేరుతోంది. యాసంగి పంటల సాగు కోసం ఈ నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. లిఫ్ట్ పరిధిలోని ఎనిమిది గ్రామాలకు వంతుల ప్రకారం నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ

రెంజల్, జనవరి 18: మండలంలోని దూపల్లి గ్రామంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లను మీకోసం మేము సేవా సంస్థ నిర్వాహకుడు రఘుపతి లక్ష్మణ్‌తరఫున గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గణేశ్‌రావు కుల కర్ణి, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లసోమ లింగంగౌడ్, సీహెచ్ సాయిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌డీసీసీబీ ప్రతినిధులకు శిక్షణ

అవగాహన కల్పిస్తున్న సీటీఐ ప్రతినిధులు

ఖిలీల్‌వాడి, జనవరి 18 : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో సీటీఐ, రాజేంద్ర నగర్ –హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అధ్యక్ష, పాలక వర్గసభ్యులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సుపరిపాలనపై బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగభూషణం వందే అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం ప్రవీణ్‌కుమార్, యాదగిరి, సూర్యప్రకాశ్, సభ్యులు విజయ్‌శంకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మహిపాల్‌రెడ్డికి నివాళి

మహిపాల్‌రెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న అన్నపూర్ణమ్మ

కమ్మర్‌పల్లి/ఆర్మూర్‌టౌన్, జనవరి 18: మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లిలో ఆయన సమాధి వద్ద గురువారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, మహిపాల్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఏలేటి మహిపాల్‌రెడ్డి విగ్రహానికి ఎంపీ అర్వింద్, మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కమ్మర్‌పల్లి, జనవరి 18: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మండలంలోని హాసాకొత్తూర్‌లో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పీఎం కిసాన్, ఉద్యోగ యోజన, ముద్రలోన్, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలను వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్, ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, తహసీల్దార్ ఆంజనేయులు, ఐకేపీ ఏపీఎం కుంట గంగారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవ్ పాల్గొన్నారు.

కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను అందజేయాలి

బాల్కొండ, జనవరి 18: మండలంలోని రైస్‌మిల్లులను కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ శ్రీధర్ గురువారం తనిఖీ చేశారు. నాగపూర్ శివారులోని లక్ష్మీనర్సింహా రైస్ మిల్, కిసాన్‌నగర్‌నలోని భూమేశ్వర్ రైస్‌మిల్‌ను తనిఖీ చేసి యజమానులతో మాట్లాడారు. 2022–23 సంవత్సరానికి సంబంధించిన వానకాలం, యాసంగికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను గడువులోగా ప్రభుత్వానికి అందించాలన్నారు. ఆయన వెంట గిర్దావర్ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నర్సరీల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి

మోర్తాడ్/ఏర్గట్ల, జనవరి 18: నర్సరీల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని మోర్తాడ్ ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. గురువారం మోర్తాడ్ మండలంలోని ధర్మోరా, శెట్‌పల్లి నర్సరీలను ఆయన పరిశీలించారు. ఆయనవెంట ఏపీవో శకుంతల, శ్రీనివాస్ ఉన్నారు.ఏర్గట్ల మండలం బట్టాపూర్‌లో హరితహారం నర్సరీని ఎంపీవో శివచరణ్ పరిశీలించారు. 9వ విడుత హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

అయోధ్యలో ఈనెల 22న చేపట్టనున్న రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆలయాల శుద్ధీకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నగరంలోని ఖిల్లా రామాలయాన్ని ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. పార్టీ నాయకులతో కలిసి చీపుర్లతో శుద్ధి చేశారు. ప్రతిఒక్కరూ తమ డివిజన్లలోని ఆలయాలను శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

– వినాయక్‌నగర్, జనవరి 18

ఆలయ దుకాణాలకు వేలం

ఎడపల్లి, జనవరి 18: మండలంలోని జాన్కంపేట్‌లో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ దుకాణా సముదాయాలకు వేలం గురువారం వేలం వేశారు. పూజా సామగ్రి, కొబ్బరికాయల విక్రయించేందుకు రూ.43,000, లడ్డూ, పులిహోర విక్రయించేందుకు రూ.39,000, సైకిల్ స్టాండ్ నిర్వహణను రూ.6,800లకు సురేశ్, శ్రీనివాస్ వేలంలో దక్కించుకున్నారు. సంవత్సరం మొత్తం దుకాణ సముదాయాలను నడుపుకొనేందుకు నిజామాబాద్‌కు చెందిన రాజు రూ.లక్ష 95 వేలకు వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వేణు, మాజీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయం తనిఖీ

నందిపేట్, జనవరి 18: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని గురువారం డీఎల్‌పీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పన్నుల బకాయిలు తదితర వివరాలు తెలుసుకున్నారు.

సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

ముప్కాల్, జనవరి 18: మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాల యజమానులతో ఎస్సై భాస్కరాచారి గురువారం సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని అన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

నవీపేట, జనవరి 18: ధర్యాపూర్‌కు చెందిన డాంకే సాయిలు(62) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నిజామాబాద్ నార్త్ రూరల్ ఇన్‌చార్జి సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై యాదగిరిగౌడ్‌తో కలిసి గురువారం స్థానిక విలేకరులతో సీఐ మాట్లాడారు. డాంకే సాయిలు తన పొలం నాట్లు వేసిన కూలీలకు డబ్బులు ఇచ్చేందుకు తన వద్ద ఉన్న రూ.20 వేలను తీసుకొని ఇంటి నుంచి బయల్దేరాడని, మండల కేంద్రంలోని ఓ బెల్ట్ షాపు వద్దకు తన స్నేహితుడు పాషాతో కలిసి ఉదయం ఏడు గంటలకు వెళ్లి మద్యం సేవించాడని తెలిపారు. అనంతరం తలకు బలమైన గాయమై సాయిలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడి కుమారుడు డాంకే నరేశ్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర దవాఖానకు తరలించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు నమోదు చేస్తామని ఇన్‌చార్జి సీఐ పేర్కొన్నారు.

సాయిలు(ఫైల్)

మృతదేహంతో రాస్తారోకో..

న్యాయం చేయాలని కోరుతూ డాంకే సాయిలు మృతదేహంతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు రాస్తారోకో చేశారు. రైతు సాయిలు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్‌చార్జి సీఐ వెంకట నారాయణ, ఎస్సై యాదగిరిగౌడ్ చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బెల్ట్ షాపుపై కేసు నమోదు

మండల కేంద్రంలో కొనసాగుతున్న బెల్ట్ షాపుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. బెల